# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 18.07.2025 | 24 క్యారెట్లు 9,933.00 | కిలో వెండి 1,24,000 | 32 °C | సంపుటి:3 | సంచిక:200

www.vishalabharati.com


## బాల్యతండాలో ప్రభుత్వ భూమి అక్రమణ

- స్పాట్ మీదికి వెళ్లి విచారణ చేసి వదిలేయడం వెనుకాల ఆంతర్యం ఏమిటి?
- అక్రమార్కులపై చర్యలు ఎందుకు తీసుకోలేదు
- జేసిబి యంత్రాలను వదిలేసిన వైనం
- కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలి

కురవి, విశాలభారతి: మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో ప్రభుత్వ భూములు కబ్జాలు చేస్తున్నా రెవిన్యూ అధికారుల తీరు "దున్నపోతు మీద వర్షం కురిసిన" చందంగా



మిగతా 2 లో



- తెలంగాణ రైతులకు చేదు వార్త
- ఎరువుల కొరత మరింత కలవరపెట్టనుంది
- రామగుండం ఫెర్టిలైజర్స్ ప్లాంట్ మూత
- అమోనియా సరఫరా చేసే పైపులో లీకేజీ
- సమస్య పరిష్కారానికి15 రోజుల మూత
- 50 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నిలిచిపోనుంది
- వర్షాకాలంలో పంటలకు యూరియా అత్యవసరం

## 15 రోజుల పాటు యూరియా బంద్..!

విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణ రైతులకు ఇది నిజంగా చేదు వార్త. ఇప్పటికే అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న రైతులను, ఇప్పుడు ఎరువుల కొరత మరింత కలవరపెట్టనుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు పెద్దఎత్తున యూరియాను సరఫరా చేసే పెద్దపల్లిలోని రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ ప్లాంట్ తాత్కాలికంగా మూతపడటమే ఇందుకు కారణం. ఈ ప్లాంట్‌లో యూరియా ఉత్పత్తికి కీలకమైన అమోనియా సరఫరా చేసే పైపులలో లీకేజీ ఏర్పడటంతో యాజమాన్యం

.. మిగతా 2 లో



- బీసీ రిజర్వేషన్లపై కవిత కీలక వ్యాఖ్యలు
- బీఆర్ఎస్ ఆర్డినెన్స్ వద్దనడం సరికాదు
- వాళ్లు నా దారికి రావాల్సిందే
- నాలుగు రోజులు టైం తీసుకుంటారేమో
- 2018 చట్ట సవరణ చేసి ఆర్డినెన్స్ తేవడం కరెక్టే
- తీన్మార్ మల్లన్న జనాభా లెక్కల్లోనే లేడు

## బీఆర్ఎస్ వాళ్లు నా దారికి రావాల్సిందే: ఎమ్మెల్సీ కవిత

ఎమ్మెల్సీ కవిత గత కొంతకాలంగా బీఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటున్న ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్ కరెక్టే అని వ్యాఖ్యానించారు. ఇవాళ మీడియాతో మాట్లాడిన ఆమె బీఆర్ఎస్ వాళ్ళు ఆర్డినెన్స్ వద్దని చెప్తున్నారని అది సరైందని కాదని చెప్పుకొచ్చారు. వాళ్ళు నా దారికి రావాల్సిందే నాలుగు రోజులు టైం తీసుకుంటారేమో అంతే' అంటూ కామెంట్స్ చేశారు. - విశాలభారతి, స్టేట్ బ్యూరో

2 లో



తెలంగాణలో కొత్తగా

## 4 రైల్వే మార్గాలు

### సీఎం రేవంత్‌రెడ్డి మంత్రి అశ్విని వైష్ణవ్‌తో కీలక భేటీ

2లో

- రాష్ట్రంలో అత్యాధునిక పరిశోధన, అభివృద్ధి కేంద్రాలు
- సెమీకండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం తెలపాలి
- సమావేశంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,ఉత్తమ్ కుమార్ రెడ్డి
- నూతన ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ పార్క్‌ను ఏర్పాటు చేయాలి
- రీజినల్ రింగ్ రైలుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానం

విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర సహకారాన్ని కోరుతూ కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో కీలక భేటీ అయ్యారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నూతన ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణం, అత్యాధునిక పరిశోధన, అభివృద్ధి కేంద్రాలు తెలంగాణలో ఉన్నాయని పేర్కొంటూ, రాష్ట్రంలో సెమీకండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు.




## హెచ్‌సీఏ అక్రమాల వెనుక కేటీఆర్, కవిత: టీసీఏ

- హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆర్థిక కుంభకోణం
- ఇప్పటికే ఈ కేసులో ఐదుగురు అరెస్ట్
- వారిని ఆరు రోజుల పాటు సీఐడీ విచారించనుంది
- తాజాగా కేటీఆర్ కవిత మీద టీసీఏ ఫిర్యాదు
- జగన్‌మోహన్ రావు వెనుక కేటీఆర్, కవితల
- హెచ్‌సీఏలోని అక్రమార్కులపై దర్యాప్తు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆర్థిక కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఇప్పటికే ఈ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేయగా తాజాగా సీఐడీ వారిని కస్టడీలోకి తీసుకుంది. ఆరు రోజుల పాటు సీఐడీ వారిని విచారించనుంది. ఈక్రమంలో సీఐడీ అధికారులు వారిని చర్లపల్లి జైలు నుంచి అదుపులోకి తీసుకున్నారు. హెచ్‌సీఏ అధ్యక్షుడు

మిగతా 2 లో

## చంద్రబాబుకు తొత్తు రేవంత్ రెడ్డి: కేటీఆర్

### సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

- గోదావరి, కృష్ణా నదిలలో హక్కులను తేల్చాలి
- చంద్రబాబు తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకున్నారు
- తెలంగాణ జలాలు రేవంత్ రెడ్డి అబ్బసొత్తుకాదు
- చంద్రబాబు ఆడించినట్లు ఆడుతున్నావు
- కాళేశ్వరం కట్టినప్పుడు చంద్రబాబు అడ్డుకున్నారు



విశాలభారతి, స్టేట్ బ్యూరో: సీఎం రేవంత్ రెడ్డిపై మరోసారి విరుచుకుపడ్డారు బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్. గురువారం రోజున రాజన్న సిరిసిల్లలో పర్యటించిన ఆయన.. మీడియాతో మాట్లాడారు. గోదావరి, కృష్ణా నదిలలో తెలంగాణ హక్కులను తేల్చాలని డిమాండ్ చేశారు. గతంలో కేంద్రానికి

మిగతా 2 లో

## కేటీఆర్, లోకేష్ మధ్య అర్ధరాత్రి మీటింగ్: సీఎం రేవంత్ రెడ్డి



- రాష్ట్ర రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది
- కేటీఆర్, నారా లోకేష్ రహస్య భేటీపై సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్‌రెడ్డి మీడియా ప్రతినిధులతో మాట్లాడారు
- అర్ధరాత్రి లోకేష్‌తో డిన్నర్ మీటింగ్ ఎందుకు చేశారో కేటీఆర్ చెప్పాలని అన్నారు

విశాలభారతి, స్టేట్ బ్యూరో: తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, టీడీపీ మంత్రి నారా లోకేష్ మధ్య జరిగినట్లు చెబుతున్న రహస్య భేటీపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రులతో సమావేశాల అనంతరం మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. 'అర్ధరాత్రి లోకేష్‌తో డిన్నర్ మీటింగ్ ఎందుకు చేశారో కేటీఆర్ చెప్పాలి' అని డిమాండ్ చేశారు.

2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
18.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



vishalabharathi Telugu Daily

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



పినపాక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేదాంతపురం గ్రామం లో ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య శిబిరంలో రక్త నమూనాలు సేకరించి డెంగ్యూ, టైఫాయిడ్, పరీక్షలు నిర్వహించడంతోపాటు, ఇంటి పరిసరాలు శుభ్రపరచుకోవాలని తమ సిబ్బందితో కలిసి, ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి పరిసరాలను పరిశీలించారు. సీజనల్ వ్యాధులైనటువంటి మలేరియా ,డెంగ్యూ జబ్బులను నివారించుటకై ప్రజలంతా తమ బాధ్యతగా చైతన్యవంతంతో తమ ఇండ్లలోని గోళాలు, డ్రమ్ములు, ప్లాస్టిక్ డబ్బాలలోని నీటిలో తోక పురుగులు(దోమల లార్వాలు) లేకుండా క్లీన్ చేసుకోవాలని పిలుపు ఇచ్చారు. గ్రామమంతటా డ్రైడ్ యాక్టివిటీస్(ఆంటీ లార్వల్ ఆపరేషన్), ఫీవర్ సర్వే కండక్ట్ చేయడం జరిగింది అని ఆయన అన్నారు. ప్రభుత్వ వైద్యశాలల అన్ని రకాల జబ్బులకు రక్త పరీక్షలు నిర్వహించబడతాయని. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. - పినపాక, విశాలభారతి



# తెలంగాణలో కొత్తగా 4 రైల్వే మార్గాలు

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి రైల్ భవన్‌లో అశ్విని వైష్ణవ్‌ను కలిశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ముచ్చెర్లలో ఏర్పాటు చేయతలపెట్టిన హైటెక్ ఎలక్ట్రానిక్ పార్కుకు సంబంధించి ఈఎంసీ 2.0 పథకం కింద తెలంగాణ అభ్యర్థనను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రీజినల్ రింగ్ రోడ్డు సమీపంలో ఒక నూతన ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి అభ్యర్థనలకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.



ముఖ్యంగా.. తెలంగాణలో ఉన్న అనుకూల వాతావరణాన్ని వివరిస్తూ, ప్రతిపాదిత అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ ప్రాజెక్ట్, మైక్రో ఎల్‌ఈడీ డిస్‌ప్లే ఫ్యాబ్ ప్రాజెక్ట్ క్రిస్టల్ మ్యాట్రిక్స్‌కు తక్షణ ఆమోదం తెలపాలని రేవంత్‌రెడ్డి కోరారు. సెమీకండక్టర్ రంగంలో తెలంగాణ అగ్రగామిగా నిలిచేందుకు ఈ ప్రాజెక్టులు అత్యంత కీలకమని ఆయన చెప్పారు.

తెలంగాణలో రైల్వే అనుసంధానతను పెంచేందుకు నూతన ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డుకు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టును ప్రతిపాదించినట్లు, దీనికి రైల్వే బోర్డు ఇప్పటికే ఫైనల్ లొకేషన్ సర్వేకు అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు. సుమారు రూ.8 వేల కోట్ల విలువైన ఈ ప్రాజెక్టుకు త్వరగా అనుమతులు ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రైలుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానం పెరగడంతో పాటు హైదరాబాద్ నగరంలోని ప్రధాన స్టేషన్లలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని, గ్రామీణ పేదరికం తగ్గి పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని ఆయన వివరించారు.

అంతేకాకుండా.. హైదరాబాద్ డ్రైపోర్ట్ నుంచి బందర్ ఓడరేవుకు అనుసంధానంగా రైలుమార్గం మంజూరు చేయాలని ముఖ్యమంత్రి అభ్యర్థించారు. ఔషధాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఫుడ్ ప్రాసెసింగ్ ఉత్పత్తుల ఎగుమతులు, పలు దిగుమతులకు ఈ మార్గం అత్యంత కీలకమని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ఆపరేషన్స్‌ను మరింత సమర్థంగా నిర్వహించేందుకు కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కూడా రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రయాణికులకు భద్రత, వేగవంతమైన సేవలు అందించేందుకు ఇది అవసరమన్నారు.

తెలంగాణలోని వివిధ ప్రాంతాల అనుసంధానం, పారిశ్రామిక, వ్యవసాయక ఎగుమతులు, దిగుమతులు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నూతన రైలు మార్గాలకు సంబంధించి పలు ప్రతిపాదనలను అందించారు. ఇందులో భాగంగా వికారాబాద్ - కృష్ణా (122 కి.మీ. - రూ.2,677 కోట్లు), కల్వకుర్తి - మాచర్ల (100 కి.మీ. - రూ.2 వేల కోట్లు), డోర్నకల్ - గద్వాల (296 కి.మీ. - రూ.6,512 కోట్లు), డోర్నకల్ - మిర్యాలగూడ (97 కి.మీ. - రూ.2,184 కోట్లు) మార్గాలను వంద శాతం రైల్వే శాఖ వ్యయంతో మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి ఈ ప్రాజెక్టులు ఎంతో అవసరమని ముఖ్యమంత్రి చెప్పారు.

# 15 రోజుల పాటు యూరియా బంద్..!

(మొదటి పేజీ తరువాయి)

ఈ నిర్ణయం తీసుకుంది.

పైపుల లీకేజీ సమస్యను పరిష్కరించడానికి ప్లాంట్‌ను 15 రోజుల పాటు మూసివేసి మరమ్మతులు చేపట్టనున్నారు. దీనివల్ల సుమారు 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఉత్పత్తి నిలిచిపోనుంది. ఇది కేవలం తెలంగాణకే కాకుండా.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపైనా తీవ్ర ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా వర్షాకాలంలో పంటలకు యూరియా అత్యవసరం. ఇలాంటి సమయంలో ఉత్పత్తి నిలిచిపోవడం రైతులపై అదనపు భారాన్ని మోపుతుంది.



తెలంగాణ రాష్ట్రానికి నెలకు 60 వేల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా కావాల్సి ఉండగా.. జూలై నెలలో కేవలం 30,800 మెట్రిక్ టన్నులు మాత్రమే కేటాయించారు. ఇప్పటికే సరఫరా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతుండగా, ఇప్పుడు ప్లాంట్ మూసివేత వారి ఆందోళనను మరింత పెంచింది. ఈ విషయంపై పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఇప్పటికే కేంద్రాన్ని అప్రమత్తం చేశారు. ఆయన కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించగా.. యూరియా సరఫరాను మెరుగుపరుస్తామని కేంద్రం హామీ ఇచ్చింది.

అయితే.. కేంద్రం హామీ ఇచ్చిన తరుణంలోనే ఎరువుల కంపెనీ తాత్కాలికంగా మూసివేయడం రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఈ పరిస్థితి యూరియా బ్లాక్ మార్కెటింగ్‌కు దారితీసే అవకాశం ఉందని.. ఇది రైతుల ఆర్థిక భారాన్ని మరింత పెంచుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కలిసి ఈ సమస్యను పరిష్కరించి, రైతులకు సకాలంలో యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. ఎరువుల కొరత పంట దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ఇది చివరికి ఆహార భద్రతపైనా పరోక్ష ప్రభావం చూపుతుందని నిపుణులు అంటున్నారు. తక్షణమే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా యూరియా సరఫరాను పునరుద్ధరించడం అత్యవసరం.

ఇదిలా ఉండగా.. నేడు నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలో యూరియా కోసం వివిధ గ్రామాల రైతులు క్యూలలో నిలబడ్డారు. పాస్‌బుక్‌లు పట్టుకుని రైతులు ఉదయాన్నే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి చేరుకుని తమ వంతు కోసం నిలబడ్డారు. క్యూలో నిలబడి అలసిపోయిన రైతులు తమ వంతు గురించి సూచనగా రాళ్ళు, పాదరక్షలు ఉంచారు. పశుసంవర్ధక మంత్రి వి. శ్రీహరి నియోజకవర్గంలో పరిస్థితి ఇలాగే ఉందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బీఆర్ఎస్ వాళ్లు నా దారికి రావాల్సిందే: ఎమ్మెల్సీ కవిత

- బీసీ రిజర్వేషన్లపై కవిత కీలక వ్యాఖ్యలు
- బీఆర్ఎస్ ఆర్డినెన్స్ వద్దనడం సరికాదు
- వాళ్లు నా దారికి రావాల్సిందే
- నాలుగు రోజులు టైం తీసుకుంటారేమో
- 2018 చట్ట సవరణ చేసి ఆర్డినెన్స్ తేవడం కరెక్టే
- తీన్మార్ మల్లన్న జనాబా లెక్కల్లోనే లేడు

**ఆర్డినెన్స్ సబబే - ఎమ్మెల్సీ కవిత**

"2018 చట్ట సవరణ చేసి ఆర్డినెన్స్ తేవడం సబబే. నేను న్యాయనిపుణుల తో చర్చించిన తర్వాతే ఆర్డినెన్స్ కు సపోర్ట్ చేశాను. బీసీ రిజర్వేషన్లపై రెండు బిల్లులు పెట్టాలని మొదట డిమాండ్ చేసింది కూడా నేనే" అని కవిత గుర్తు చేశారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నేతలు స్పందించేలదని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు కవిత స్పందించారు. అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను అంటూ బదులిచ్చారు. నా దృష్టిలో తీన్మార్ మల్లన్న అనే వ్యక్తి జనాభా లెక్కల్లోనే లేదని ఆయన గురించి చర్చ అనవసరం" అని కవిత చెప్పారు.

**బనకచర్లను వెంటనే ఆపాలి - కవిత**

జల శక్తి మంత్రిత్వశాఖ సమావేశంలో బనకచర్లపై చర్చించినట్లు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చినట్లు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో స్పష్టంగా చెప్పిందని కవిత చెప్పారు. ఈ మేరకు ప్రకటన కూడా విడుదలైందని గుర్తు చేశారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం బనకచర్లపై చర్చ జరగలేదని



అంటున్నారని రాష్ట్రానికి నష్టం జరుగుతుంటే ముఖ్యమంత్రికి సీరియస్ నెస్ లేదని విమర్శించారు. అసలు బనకచర్ల వల్ల ఏపీకి ఎలాంటి లాభం లేదన్నారు. ఇప్పటికే ఆయకట్టు ఉన్న ప్రాంతాలకు మళ్లీ నీళ్లను మళ్లించటం ఏంటని ప్రశ్నించారు. కుట్ర పూరితంగా కాంట్రాక్టర్ల కోసం చేపడుతున్న ప్రాజెక్ట్ బనకచర్ల అని ఆరోపించారు. బనకచర్ల ప్రాజెక్ట్ ను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై జాగృతి న్యాయ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు

# హెచ్‌సీఏ అక్రమాల వెనుక కేటీఆర్, కవిత: టీసీఏ

(మొదటి పేజీ తరువాయి)

జగన్‌మోహ్ రావు, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ సెక్రటరీ రాజేందర్ యాదవ్, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్ కవిత యాదవ్, హెచ్‌సీఏ సీఈవో సునీల్, హెచ్‌సీఏ ట్రెజరర్ శ్రీనివాసరావులను సీఐడీ విచారించనుంది. ఇదిలా ఉంటే తాజాగా ఈకేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత మీద తెలంగాణ క్రికెట్ అసోసియేషన్(టీసీఏ).. సీఐడీకి ఫిర్యాదు చేసింది.

హెచ్‌సీఏ ఎన్నికల్లోకి ఉన్నట్లుండి జగన్‌మోహన్ రావు రావడం వెనుక కేటీఆర్, కవితల హస్తం ఉందని ఆరోపిస్తూ.. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ గురువారం నాడు సీఐడీకి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు టీసీఏ అధికారులు అడిషనల్ డీజ చారు సిన్హాను కలిశారు. హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్‌మోహన్ రావు గెలిచిన వెంటనే తన విజయాన్ని కేటీఆర్, కవిత, హరీష్ రావుకి అంకితం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దీనిపై ఫిర్యాదు చేస్తూ, కవిత, కేటీఆర్‌తో పాటు హెచ్‌సీఏలోని కొందరు అక్రమార్కులపై దర్యాప్తు చేయాలని కోరారు. గత 10 ఏళ్లలో బీసీసీఐ నుంచి దాదాపు రూ.500-600 కోట్ల నిధులు వచ్చినా, క్రికెట్ అభివృద్ధికి సంబంధించిన పనులు జరగలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

క్రికెట్ అభివృద్ధి కోసం బీసీసీఐ నుంచి హెచ్‌సీఏకు భారీగా నిధులు వచ్చినా.. హైదరాబాద్‌లో మాత్రం క్రికెట్ అభివృద్ధి కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని.. అలానే హైదరాబాద్‌లో క్రికెట్ కోసం ఎలాంటి కొత్త ఆస్తులు కొనలేదని తెలిపారు. పైగా ఉన్న వాటిని అభివృద్ధి చేయలేదని ఆరోపించారు.. గత 10 ఏళ్లలో హెచ్‌సీఏ ఆఫీస్ బేరర్ల ఆస్తులు మాత్రం బాగా పెరిగాయని ఫిర్యాదులో ఆరోపించారు. దీనిని బట్టి హెచ్‌సీఐఏలో అవినీతి జరిగిందని స్పష్టంగా అర్థం అవుతుందని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సీఐడీకి ఫిర్యాదు చేసింది. ఈ మొత్తం అవినీతి బాగోతంపై సీఐడీ ఫోకస్ పెట్టింది. కస్టడీ విచారణలో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.




### కేటీఆర్, లోకేష్ మధ్య అర్ధరాత్రి మీటింగ్:

# సీఎం రేవంత్ రెడ్డి



కేటీఆర్, లోకేష్ భేటీ గురించి కాంగ్రెస్ పార్టీ గతంలోనూ ఆరోపణలు చేసింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో టీడీపీ మద్దతు కోసం కేటీఆర్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ ఎన్డీఏ అభ్యర్థి పోటీ చేసినా.. అతనికి మద్దతు ఇవ్వకుండా.. మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యులకు టికెట్ ఇస్తే వారికే మద్దతు ఇవ్వాలని కేటీఆర్ కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. మాగంటి గోపీనాథ్, టీడీపీ ఆవిర్భావం నుంచి ఆ పార్టీలో ఉన్నప్పటికీ.. 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత బీఆర్ఎస్‌లో చేరి రెండుసార్లు విజయం సాధించారు. అయితే... ఇటీవల ఆయన మరణించడంతో ఉపఎన్నిక అనివార్యమైంది.

ఈ ఆరోపణలపై ఇప్పటివరకు బీఆర్ఎస్ గానీ, టీడీపీ గానీ స్పందించలేదు. కేటీఆర్, లోకేష్ మధ్య భేటీ జరిగిందా లేదా అనేది అస్పష్టంగా ఉంది. అయితే.. సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ఈ ఆరోపణలను చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. టీడీపీ సహకరిస్తేనే మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యులకు టికెట్ ఇస్తామని.. లేదంటే ఇతరులకు ఇస్తామని కేటీఆర్ అన్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

ఇదే చిట్‌చాట్‌లో రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపై కూడా విమర్శలు గుప్పించారు. కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో హడావుడి చేయడం లేదని, నిందితులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అన్ని విచారణలు పారదర్శకంగా జరుగుతాయని ఆయన హామీ ఇచ్చారు. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడేందుకు కిషన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించిన రేవంత్‌రెడ్డి, తాము మాత్రం ఈ కేసులను వదిలిపెట్టబోమని తేల్చి చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు చురుకుగా సాగుతోందని, మరిన్ని అరెస్టులు కూడా ఉంటాయని ఆయన సంకేతాలు ఇచ్చారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన పాలనపై వస్తున్న విమర్శలకు దీటుగా స్పందించారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం కేంద్రంతో చర్చలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. 'ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటి?' అని ప్రశ్నించారు. బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని పేర్కొన్న సీఎం, ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరించామని తెలిపారు.

మిగిలిన అంశాలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ చర్చిస్తుందని, 'నేను ఇంజనీర్‌ను కాదు.. సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం' అని వివరించారు. ప్రజలు తమకు అధికారం ఇచ్చారని, రాష్ట్ర సమస్యలను కేంద్రానికి చేరవేయడం తన బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. 'ఢిల్లీకి కాకుండా ఫామ్‌హౌస్‌కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు' అని పరోక్షంగా కేసీఆర్‌ను విమర్శించారు. నెలకు కనీసం రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు.

**ప్రతిపక్షాలపై విమర్శల వర్షం..**

ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో అసెంబ్లీలో చర్చకు సిద్ధమని రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. 'కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు. గతంలో సవాల్ విసిరితే పారిపోయారు' అంటూ కేటీఆర్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'గంజాయి బ్యాచ్‌కి నేను భయపడను. భయపడితే నేను రేవంత్ రెడ్డి అవుతానా?' అంటూ ధ్వజమెత్తారు.

బీసీ రిజర్వేషన్లపై తమదైన వ్యూహం ఉందని, కేటీఆర్ డ్రగ్స్ కేసుపై.. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందని తెలిపారు. 'విలన్లు క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారు' అంటూ పరోక్ష వ్యాఖ్యలు చేశారు. కిషన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై సవాల్ విసిరిన రేవంత్, ఫోన్ ట్యాపింగ్ కేసుపై కూడా కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో కలిసి పని చేస్తామని, కేసీఆర్ సభకు రావాలని ఆహ్వానించారు. తనపై ఉన్న కేసులపై తొందరపడబోనని, చట్టం తన పని తాను చేసుకుంటుందని, హడావుడి చేస్తే మీడియానే ప్రశ్నిస్తుందని అన్నారు. బీజేపీ సీబీఐ కేసుల పేరుతో రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినేటెడ్ పోస్టులను తిరిగి భర్తీ చేస్తామని.. ప్రస్తుతం 65 కార్పొరేషన్లకు రెండేళ్ల పదవీకాలంతో నియామకాలు జరిగాయని సీఎం వెల్లడించారు.

# బాల్యతండాలో ప్రభుత్వ భూమి అక్రమణ

(మొదటి పేజీ తరువాయి)



ఉంది. ఇంతకీ కురవి మండలంలో ప్రభుత్వ రెవిన్యూ శాఖ ఉన్నట్లా.., లేనట్లా..?అని ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు. బాల్యతండాలో ప్రభుత్వ భూమి కబ్జానే అందుకు నిదర్శనం. మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని నేరడ గ్రామ శివారులో, బాల్యతండ వెనుక భాగంలోని సర్వే నం. 545/1లో సుమారు 30 గుంటల ప్రభుత్వ బోడు భూమిని, కొంతమంది వ్యక్తులు అక్రమంగా జేసీబి (హిటాచి మెషిన్) యంత్రాల సహాయంతో చదును చేస్తూ కబ్జా చేస్తున్న విషయం తెలిసిందే. ప్రభుత్వ భూమి ఆక్రమణపై కురవి రెవిన్యూ అధికారి స్పందించి స్పాట్ మీదికి వెళ్లి విచారణ జరిపారు. ప్రభుత్వ భూమిని యంత్రాల సహాయంతో బోడు భూమిని చదును చేసి కబ్జా చేస్తున్నారని విచారణలో తేలినా భూ కబ్జా నిర్వాహకులపై చర్యలు తీసుకోగా పోగా యంత్రాలను సీజ్ చేయకుండా వదిలేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమార్కులపై రెవిన్యూ శాఖ పరమైన చర్యలు తీసుకోకుండా వదిలేయడంపై ఆంతర్యం ఏమిటి..? తెరవెనుక ఏం.., జరిగింది..? భూ అక్రమార్కులకు.., రెవిన్యూ అధికారులకు భేరం కుదిరిందా..? ఇలా ప్రజల్లో అనేక ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. గత నెల 28 తేదీ నుండి ఇప్పటికే సుమారు 30 గంటల బోడు భూమిని చదును చేశారని స్థానికులు ఆరోపించారు. పలు మార్లు స్థానిక రెవిన్యూ అధికారులకు సమాచారం తెలిపినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా బాంబులతో బ్లాస్టింగ్ చేసి యంత్రాలతో చదును చేస్తున్న అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. భూ ఆక్రమణలో అధికారుల చేతివాటం ఉందా..? అందుకే కాబోలు పగలు-రాత్రి తేడా లేకుండా పనిచేస్తున్న యంత్రాలను, నిర్వాహకులపై చర్యలు తీసుకోవడంలో మౌనం పాటిస్తున్నారు.

# చంద్రబాబుకు తొత్తు రేవంత్ రెడ్డి : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)



ఉత్తరాలు రాసి చంద్రబాబు తెలంగాణలోని ప్రాజెక్టులు అడ్డుకోలేదా అని గుర్తు చేశారు. కాళేశ్వరం కట్టినప్పుడు చంద్రబాబు అడ్డుకున్నారని అన్నారు.

తెలంగాణ జలాలు రేవంత్ రెడ్డి అబ్బసొత్తు, తాత జాగీర్ కాదని అన్నారు కేటీఆర్. ఎవరిని అడిగి కమిటీ వేశావ్? అని సీఎంను నిలదీశారు. చంద్రబాబు అడిగితే కమిటీకి ఒప్పుకుంటావా? అని ప్రశ్నించారు. చంద్రబాబుపై ప్రేమ ఉంటే ఇంటి ముందు ఆయన విగ్రహం కట్టుకో అని సీఎంకు చురకలు అంటించారు. తెలంగాణ హక్కులను చంద్రబాబుకు దారదత్తం చేస్తావా? అని నిలదీశారు. తమకు ఆంధ్రా ప్రజలకు వ్యతిరేకం కాదని అన్నారు. 'కృష్ణా బోర్డును ఏపీకి తరలించడం గొప్ప విషయమా?.. రేవంత్ రెడ్డి నీకు సిగ్గు లేదా.. చంద్రబాబు ఆడించినట్టు ఆడితే.. కేంద్రానికి బుద్ధి చెప్తాం.. తెలంగాణ నీళ్లను తరలిస్తే.. బీఆర్ఎస్ ఊరుకోదు' అంటూ సీఎం రేవంత్ పై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

కోవర్టులు ఎవరో, తెలంగాణ కోసం కొట్లాడిన వారు ఎవరో తేలిపోయిందని, తన గురువు చంద్రబాబుపై విశ్వాసం చూపించడానికి, తెలంగాణ విధ్వంసం కావలసిందేనా అని ప్రశ్నించారు. ఇలాంటప్పుడు రెండు రాష్ట్రాలు, ఇద్దరు ముఖ్యమంత్రులు ఎందుకు?, సరిహద్దులు చెరిపేస్తే తెలంగాణా మీద ఉన్న అక్కసు చల్లారుతుందని విమర్శించారు.

ఒక్క నీటి బొట్టు అక్రమంగా ఏపీకి అప్పజెప్పినా, మరో పోరాటం తలెత్తుతుందని కేటీఆర్ హెచ్చరించారు. బనకచర్ల వెనక చంద్రబాబు మతలబు నడిచిందని విమర్శించారు. తెలంగాణ జలహక్కుల్ని రేవంత్ ఆంధ్రాకు ధారాదత్తం చేశారని, నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ ఆనాడు ఉద్యమించిన తెలంగాణ మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాల్సిందేనని అన్నారు. బనకచర్ల ప్రస్తావన వస్తే బాయ్‌కాట్ చేస్తామంటూ ముందురోజు పత్రికలకు లీకులిచ్చిన రేవంత్.. అర్ధరాత్రి ఢిల్లీకి పయనమయ్యారని కేటీఆర్ విమర్శించారు. తెల్లారేసరికి చంద్రబాబుతో సమావేశ అయ్యారని, 'బనకచర్ల అనేదే తమ సింగిల్ పాయింట్ ఎజెండా' అని చెప్పిన ఏపీతో ఢిల్లీ వేదికగా చర్చలకు కూర్చున్నారని గుర్తు చేశారు.



# ఉచిత ఆరోగ్య శిబిరం

**వాజేడు, విశాలభారతి:**
మండల పరిధి కృష్ణాపురం గ్రామపంచాయతీ ఇక్కడేకల్ గ్రామంలో పేరూరు ప్రభుత్వ వైద్యశాల పరిధి కడేకల్ గ్రామంలో డాక్టర్ రహిల్ ఆధ్వరంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. కడేకల్ గ్రామంలోని రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ప్రతి ఒక వ్యక్తి పరిసరాలు పరిశుభ్రతంగా ఉంచుకోవాలి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ప్రభుత్వ వైద్యుల సలహాలు సూచనలు పాటిస్తూ దోమతెర వాడాలని, కాల్చి చల్లార్చిన నీరును త్రాగాలి ఇంటి పరిసర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేరూరు ప్రభుత్వ అధికారి రహిల్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శ్రీను, తిరుపతి, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ల టేబులు పంపిణీ

**తిరుమలగిరి, విశాలభారతి:**
మండలంలోని తొండ ప్రభుత్వ పాఠశాలలోనే ట్రైనింగ్ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని విజ్ఞాన భారతీయ ఇంజనీరింగ్ కళాశాల చైర్ పర్సన్ గౌతమ్ రావు అన్నారు. వి బి ఐ టి కళాశాల చెందిన పలువురు విద్యార్థులు స్ట్రీట్ అవసరమైన అవసరాలను గుర్తించి రెండు లక్షల రూపాయల విలువైన సైన్స్ ల్యాబ్ వస్తువులు కంప్యూటర్ టేబుల్స్, సౌండ్ సిస్టం సీసీ కెమెరాలను గురువారం పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ విద్యార్థుల్లో సామాజిక బాధ్యత ఉండాలని యువత దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలను యువత బలోపేతం చేయాలని కోరారు. గ్రామాలలో అందరూ కలిసికట్టుగా ఉంటే అభివృద్ధి చెందుతాయని తెలిపారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని విద్యార్థులు యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ శాంతయ్య, హైదరాబాద్ డిప్యూటీ డిఈఓ గాజుల శ్రీనివాస్, స్వరూపా రాణి, పోతులయ్య,స్నేహ రెడ్డి, బాలాజీ,ఎన్ శాతవాహనరావు, రామాంజనేయ,సోమనారాయణ, వినోద రావు, పుల్లయ్య,వెంకన్న లక్ష్మయ్య,ఎస్ఎంసి చైర్మన్ లోడే అనిత ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పెద్ద అంబర్పేట్
# జెసిబి షోరూమ్ వద్ద రోడ్డు ప్రమాదం

## ట్రాఫిక్ సిగ్నల్స్ పై తక్షణ చర్యలు అవసరం

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ జెసిబి షోరూం సమీపంలో రెండు బైకుల మధ్య రోడ్డు ప్రమాదం జరిగింది, రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ జెసిబి షోరూమ్ సమీపంలో బుధవారం సాయంత్రం రెండు బైకుల మధ్య రోడ్డు ప్రమాదం జరిగింది, ఈ ప్రాంతంలో నిత్యం ఏదో ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుంటాయి, దీనికి ప్రధాన కారణం ఇక్కడ ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ సరిగా లేకపోవడం సిగ్నల్స్ ఉన్నప్పటికీ అవి స్పష్టంగా కనిపించకపోవడం వల్ల వాహనదారులు గందరగోళానికి గురై ప్రమాదాలకు గురవుతున్నారు, ఇలాంటి ప్రాణ నష్టాలను నివారించడానికి తక్షణమే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ సిగ్నల్స్ స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని అవసరమైతే అదనపు హెచ్చరిక బోర్డులు లైటింగ్లు ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకులు పిల్లి శ్రీనివాస్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.





# దోమల వ్యాప్తిని అరికట్టాలని వినతిపత్ర

**ఆర్మూర్, విశాలభారతి:**
దోమల వ్యాప్తిని అరికట్టాలని మాయాపూర్, గ్రామపంచాయతీ కార్యదర్శి రుద్ర వెంకటేష్ కు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది గురువారం వినతి పత్రం అందజేశారు. సీజన్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున దోమల వ్యాప్తి నిర్మూలించడానికి ఫాగింగ్, మరియు స్ప్రేయింగ్ ఆయిల్ బాల్స్, నీటి నిల్వ ఉన్న ప్రాంతాలలో స్టాగ్నేషన్ పాయింట్స్ గుర్తించి పూడ్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి సతీష్, ఏఎన్ఎం సుజాత, ఆశ వర్కర్లు లలిత, కొండూరు మీనా తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్ ఓ సి అందజేత

**ఆర్మూర్, విశాలభారతి:**
బాధిత కుటుంబానికి ఎల్ఓసి కాపీని ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జ్ పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి గురువారం హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఆఫీస్ లో అందజేశారు. పెర్కిట్ గ్రామానికి చెందిన కుంచ జయంతి బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతూ సర్జరీ కొరకు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వినయ్ రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి కాపీని బాధిత కుటుంబ అందజేశారు.



# గండి చెరువులో మట్టి తవ్వకాలను పరిశీలించిన మైనింగ్ అధికారులు



**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**
గండి చెరువు గ్రామంలో పరిధిలోని సర్వేనెంబర్ 261లోగాల భూమిలో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు రంగారెడ్డి జిల్లా మైనింగ్ అధికారులు తవ్వకాలు జరిగే ప్రాంతాన్ని సందర్శించి తనిఖీలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మైనింగ్ అధికారి నగర జ్యోతి మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం గండిచేరువు గ్రామంలో సర్వేనెంబర్ 261 లో గల భూమి నందు అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని సమాచారం మేరకు అబ్దుల్లాపూర్మెట్ రెవెన్యూ అధికారులు స్థానిక పోలీస్ అధికారుల సహాయంతో తవ్వకాలు జరిగే చోటును సందర్శించి తాత్కాలికంగా పనులను నిలిపివేశారు, అనంతరం నిబంధనకు లోబడి తవ్వకాలు జరుగుతున్నాయా లేదా అనుమతులు ఎంతవరకు ఉన్నాయి మట్టి తవ్వకాలు ఏ మేరకు జరిగాయి అనే అంశంలో తవ్వకాలు చేపట్టిన ప్రాంతంలో కొలతలను వేసి ఉన్నతాధికారులకు సమాచారాన్ని తెలియజేయడం జరిగిందని తదుపరి అంశాలను నివేదిక ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ అధికారి నగర జ్యోతి, అబ్దుల్లాపూర్మెట్ రెవెన్యూ అధికారి రి రాంబాబు, స్థానిక అబ్దుల్లాపూర్మెట్ అడ్మిన్ ఎస్సై కరుణాకర్ రెడ్డి తోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ సందర్భంగా జాగ్రత్తలు తీసుకోవాలి

## కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
బోనాల పండుగ సందర్భంగా ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా హయత్ నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వంశీకృష్ణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..బోనాల పండుగ సందర్భంగా ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఆలయ పరిసర ప్రాంతాల్లో ఎలాంటి భూగర్భ డ్రైనేజ్,రోడ్డు సదుపాయం సమస్యలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా ఆలయాల వద్ద త్రాగునీరు, విద్యుత్ దీపాలు, అధిక రద్దీ ఉన్నచోట్ల బారికేట్స్ ఏర్పాటు చేయాలని, వారు సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి,నాగోల్ కార్పొరేటర్ చింతల సురేందర్ యాదవ్, బీ.యన్. రెడ్డి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టమాటా లోడు డీసీఎం బోల్తా

## రోడ్డుపై పడిపోయిన లక్షల విలువ చేసే టమాటాలు



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
ఓ టమాటాల లోడు డీసీఎం అదుపుతప్పి పివిఎన్ఆర్ ఎక్స్ప్రెస్ పిల్లర్ను ఢీకొని బోల్తా పడింది. ఈ సంఘటన గురువారం ఉదయం రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పిల్లర్ నెంబర్ 216 సమీపంలో జరిగింది. వివరాలు.. కొందరు రైతులు శంషాబాద్ నుంచి గుడిమల్కాపూర్ కూరగాయల మార్కెట్కు డీసీఎం వాహనంలో టమాటాలలోడుతో బయలుదేరారు. ఈ క్రమంలో మార్గమధ్యంలో రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పివిఎన్ఆర్ ఎక్స్ప్రెస్ వే పిల్లర్ నంబర్ 216కు వేగంగా వెళుతున్న డి సి యం డికొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో టమాటాల బాక్సు మొత్తం రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి. అదృష్టవశాత్తు ఈ ఘటనలో రైతులు ఎవరికీ గాయాలు కాలేదు. వాహనం డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారమందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.
మాటలు మొత్తం పూర్తిగా రోడ్డుపై పడిపోవడంతో వాహనాలు స్తంభించి పోయాయి. ట్రాఫిక్ పోలీసులు వాహనాలను క్లియర్ చేశారు. చలో రూపాయలు విలువ చేసి టమాటాలు రోడ్డుపై చల్లాచెదురుగా పడిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

# అనాజ్ పూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన గౌడ సంఘ సభ్యులు



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
అనాజ్ పూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన గౌడ సంఘం సభ్యులు గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డిని వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారిని కోటసింగారం వండ్ల మార్కెట్ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గౌడ సంఘం కార్యవర్గాన్ని చిలుక మధుసూదన్ రెడ్డి అభినందించడం జరిగింది, అనాజ్పూర్ గ్రామ గౌడ సంఘం కి కమ్యూనిటీ హాల్ కావాలని కోరగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో గౌడ సంఘ కమ్యూనిటీ హాల్ మంజూరు చేపిస్తామని చిలుక మధుసూదన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ కార్యవర్గ సభ్యులు అనాజ్ పూర్ గ్రామ గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# రేప్ కేసులో 20 ఏళ్ల జైలు

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
రేప్ కేసులో న్యాయస్థానం ఓ యువకుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, 8000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించింది. శంషాబాద్ ఆర్.జి.ఐఎ పిఎస్ ఇన్స్పెక్టర్ బాలరాజు కేసు వివరాలు వెల్లడించారు. బీహార్ రాష్ట్రానికి చెందిన రంజిత్ సింగ్ (29) కొన్ని రోజులుగా గగన్ పహాడ్ గ్రామంలో ఉంటూ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. 2019 సంవత్సరంలో అతడు పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై అత్యాచారం చేశాడు. ఈ మేరకు అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేసి పూర్తి ఆధారాలతో కోర్టులో అభియోగపత్రాలు దాఖలు చేశారు. ఈ మేరకు కేసు పూర్వపరాలు పరిశీలించిన రాజేంద్రనగర్ లోని ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి ఆంజనేయులు నిందితుడైన రంజిత్ సింగ్కు 20 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు. అప్పట్లో కేసు విచారణ అధికారిగా ఏసీపీ అశోక్ కుమార్ వ్యవహరించారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
శుక్రవారం
18.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com

vishalabharathi Telugu Daily

## మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయండి



**మణుగూరు, విశాలభారతి:** శుక్రవారం ఉదయం 11.00 గం పినపాక నియోజకవర్గం బూర్గంపాడు మండలం మార్కెట్ యార్డులో ఇందిరా మహిళా శక్తి సంబరాలల్లో పాల్గొంటున్న ముఖ్య అతిధులు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరవుతున్న సందర్భంగా మణుగూరు మండల పట్టణం లో ఉన్నటువంటి కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకులు అనుబంధ సంఘ నాయకులు అందరూ హాజరై జయప్రదం చేయవలసిందిగా మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

GENERAL NEWS

# మంత్రుల పేరు చెప్పి బిల్డర్ బెదిరింపులు

- రోడ్డున ఆక్రమించి మరో నిర్మాణం
- బిల్డర్ చింతల ఉపేందర్ రెడ్డిపై మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదులు



**మేడిపల్లి, విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని బండి గార్డెన్ ఎదురుగా నాగచంద్ర రెసిడెన్సీలో లక్షలు పెట్టి ప్లాట్లు కొనుగోలు చేశామని కనీస సౌకర్యాలు కల్పించకుండ బిల్డర్ చింతల ఉపేందర్ రెడ్డి బెదిరింపులకి పాల్పడుతున్నాడని అపార్ట్మెంట్ వాసులు తెలిపారు. గురువారం అపార్ట్మెంట్ వాసులు బిల్డర్ ఉపేందర్ పై మేడిపల్లి పోలీస్ స్టేషన్ తో పాటు రోడ్డును ఆక్రమించి మరో నిర్మాణం చేవడుతున్నాడని మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదులు చేశారు.

ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ సువిని ఇన్ ఫ్రా ప్రైవేటు లిమిటెడ్ వారు నాగచంద్ర రెసిడెన్సీ పేరుతో అయిదు అంతస్తులతో 30 ప్లాట్లుగా బిల్డర్ చింతల ఉపేందర్ రెడ్డి నిర్మాణం చేపట్టారని దీనిని 2023 సంవత్సరంలో పూర్తి చేసి ప్లాటు ఓనర్లకు అప్పజెప్పుతామని చెప్పడం జరిగిందని నేటికి అసంపూర్తిగా నిర్మాణం చేసి తప్పించుకొని తిరుగుతున్నాడని అన్నారు. లిఫ్ట్ పనులు చేపించలేదని మెట్లకు గ్రిల్స్ బిగించలేదని వాపోయారు.ప్రతి రోజు పిల్లలు,పెద్దలు,గర్భిణిలు ఫ్లోర్లు ఎక్కడం దిగడం నరక యాతనగ ఉందని తెలిపారు.అసంపూర్తిగా ఉన్న పనులను చేపించమని బిల్డర్ ను పలుమార్లు కోరినా చేపించక పోగా నేను చేపించను మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి నాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి వెంకట్ రెడ్డి తెలుసని బెదిరింపులకు పాల్పడుతున్నాడు.దీంతో పాటు అపార్ట్మెంట్ లోని ఆయన వాటాకు వచ్చిన ప్లాట్లన్నింటిని అమ్ముకొని డెవలప్మెంట్ కు ఇచ్చిన ల్యాండ్ ఓనర్ ప్లాట్ల ఓనర్ ప్లాట్లు మార్టిగేజ్ లో పెట్టాడని తెలిపారు.

నాగచంద్ర రెసిడెన్సీ ఎదురుగా పదిహేను ఫీట్ల రోడ్డును ఆక్రమించి మరో నిర్మాణం చేపట్టడంతో పాటు పార్కింగ్ కు వదిలిన స్థలాన్ని జెప్టో కార్యకలాపాలు సాగిస్తూ లక్షలు దండుకుంటున్నాడు. జెప్టో వాహనాలు మొత్తం రోడ్లపై పెట్టి మహిళలు,కాలేజి అమ్మాయిలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారని, తక్షణమే స్పందించి చేయాల్సిన పనులు చేపించకుంటే అపార్ట్మెంట్ వాసులందరం దర్నాకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కె.పూర్ణిమా, పి.సంధ్య,నాగేశ్వర్ రావు, సురేందర్, వెంకటరమణ, శ్రీనివాస్, కార్తీక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు విధులు బహిష్కరణ

**వాజేడు, విశాలభారతి:** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో జాతీయ గ్రామీ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు గత మూడు నెలల నుండి జీతాలు రాక అనేక ఇబ్బందులు పడుతున్నామని మాకు జీతాలు ఇప్పించండి. అంటూ ఈరోజు విధులు బహిష్కరిస్తూ వాజేడు ఎంపీడీవో శ్రీకాంత్ నాయుడుకు మెమొరండం ఇవ్వడం జరిగింది. ఎంపీడీవో స్పందిస్తూ ఫీల్డ్ అసిస్టెంట్లకు మూడు నెలలు నుండి జీతాలు రాకపోవడం వాస్తవం చాలా బాధాకరమని ఫీల్డ్ అసిస్టెంట్లు ఇచ్చిన వినతి పత్రాన్ని సంబంధిత జిల్లా అధికారులకు చేరే విధంగా తన వంతు కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాజేడు మండల ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ అధ్యక్షులు అరికెళ్ల సమ్మయ్య, తాటి రవి, గొంది గౌరి బాబు, అబ్బు శ్రీను, రమకుమారి, రాంబాబు విజయకుమారి, ఆదినారాయణ, గాంధీ తదితరులు పాల్గొన్నారు.



## అనాథవృద్ధులతో కలిసి జన్మదిన వేడుకలు

**దేవరుప్పుల, విశాలభారతి:** మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు ఈ రోజు తన జన్మదినం సందర్భంగా దేవరుప్పుల మండలం,సీతారాంపురం గ్రామంలోని అనాథ వృద్ధ శరణాలయంలో అనాథ వృద్ధులతో కలిసి తన జన్మదిన వేడుకలను కుటుంబసమేతంగా జరుపుకున్నారు.అనంతరం వృద్ధులకు పండ్లు,మిఠాయిలు పండ్ల పంపిణీ చేశాడు.అలాగే 10 రోజులకు సరిపడే నిత్యవసర సరుకులను అనాథ వృద్ధ శరణాలయ నిర్వాహకుడు బ్రహ్మాచారికి అందజేశాడు.

## మానవత్వం చాటుకున్న కానిస్టేబుల్ సింహాచలం



**మణుగూరు, విశాలభారతి:** కరకగూడెం మండలంలో మోతే సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహన ప్రయాణికుడు తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే, నీలాద్రిపేట గండి గ్రామానికి చెందిన కుంజా శివ అనే వ్యక్తి తన వ్యక్తిగత పనుల నిమిత్తం కరకగూడెం వైపు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. మోతే వద్ద కోళ్ల ఫారం సమీపంలో వాహనాన్ని మితిమీరిన వేగంతో నడుపుతూ అదుపు తప్పడంతో రోడ్డుపై పడిపోయాడు. ప్రమాద సమయంలో శివ మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్టు సమాచారం. ఈ ప్రమాదాన్ని గమనించిన కానిస్టేబుల్ సింహాచలం, వినోద్ వెంటనే స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు. రక్తపు మడుగులో ఉన్న శివను కరకగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ ఘటనలో కానిస్టేబుల్ సింహాచలం చూపిన చొరవ, బాధితుడికి చేసిన సహాయం స్థానికుల్లో అభినందనీయంగా మారింది. , ఒక మానవతావాది కోణంలో స్పందించిన సింహాచలం నిండు ప్రాణాన్ని కాపాడిన వారధిగా నిలిచారు. పోలీస్ సేవలు కేవలం శాంతి కాపాడటానికి మాత్రమే కాకుండా, ప్రాణాలు కాపాడేందుకు కూడా ఎలా నిలుస్తాయో ఈ సంఘటన మరోసారి రుజువు చేసింది.



## ప్లాస్టిక్, రీసైక్లింగ్ ఫ్యాక్టరీ వద్దు

### జిల్లా కలెక్టర్, తహసిల్దార్, మున్సిపల్ కార్యాయాలలో వినతి పత్రాలు అందజేసిన శివలింగాపురం గ్రామస్తులు

**మణుగూరు, విశాలభారతి:** ప్లాస్టిక్ , రీసైక్లింగ్ ఫ్యాక్టరీ వద్దంటూ శివలింగాపురం గ్రామస్తులు గురువారం నాడు జిల్లా కలెక్టర్, తహసిల్దార్, మున్సిపల్ కార్యాయాలలో వినతి పత్రాలు అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచుల రీసైక్లింగ్ ఫ్యాక్టరీ పెట్టాలంటూ దానికి సంబంధించిన కొంత సామాన్లు సాయిరాం ఫంక్షన్ హాల్ లో దింపారని, రీసైకిలింగ్ ఫ్యాక్టరీ పెట్టాలని చూస్తున్నట్టు తెలియడంతో గ్రామస్తులు అందరూ ఈ ఫ్యాక్టరీ విషతుల్యమైనటువంటి ఫ్యాక్టరీ అని అన్నారు. ఫ్యాక్టరీ పెడితే చుట్టుపక్కల ఉన్న ప్రజలకు క్యాన్సర్, ఉదర సంబంధమైన వ్యాధులు, గుండె వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని,ఈ ఫ్యాక్టరీ ఊర్లలో పెట్టరాదని, ఊరు బయట ఎక్కడో ఫ్యాక్టరీలు పెట్టాలని, నిబంధనలు ఉన్నాయని, ఈ ఫ్యాక్టరీ విషతుల్యమైనటువంటి రసాయనాలను వ్యక్తపదార్థాలను వెదజల్లుతుందని పర్యావరణ పరిరక్షణకు ఇది ప్రమాదకరమని తెలిపారు. దీనిని గతంలో లక్ష్మీపురంలో పెడితే గ్రామస్తులు వ్యతిరేకించడంతో నిలిపివేశారన్నారు. ఇప్పుడు శివలింగాపురం గ్రామంలో పెట్టాలని ప్రయత్నం చేస్తున్నారని దీనిని వెంటనే విరమించుకోవాలని శివలింగాపురం గ్రామస్తులు సోమవారం గ్రీవెన్స్ డే లో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు కు మరియు మణుగూరు మండల తాహసిల్దార్ అద్దంకి నరేష్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ కి వినతి పత్రాలు అందజేశారు. ఫ్యాక్టరీ పెడితే ఊరుకునేది ప్రజల ప్రాణాలతో ఆడుకుంటే సహించేది లేదని వెంటనే అలాంటి ఆలోచన విరమించుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## సత్తా చాటుతున్న ఎక్సలెంట్ విద్యార్థులు

- నవోదయ, సైనిక్ పోటీ పరీక్షలలో ఎక్సలెంట్ విద్యార్థులుకు చోటు
- స్టేట్ టీ.20 రైసింగ్ భారత్ క్రికెట్ లీగ్ కీ సెలెక్ట్ అయిన ఏక్సలెంట్ బొంబాయి కాలనీ విద్యార్థులు

**మణుగూరు, విశాలభారతి:** మణుగూరు స్థానిక ఏక్సలెంట్ బొంబాయి కాలని పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న పి.గౌతమ్ ఒకేసారి ప్రతిష్టాత్మకమైన నవోదయ మరియు సైనిక్ పోటీ పరీక్షలలో అర్హత సాధించి సత్తా చాటాడు అలాగే మరొక విద్యార్థి 9 వ తరగగతి చదువుతున్న జే.అశ్వింద్రువ్ టీ.20 రైసింగ్ భారత్ క్రికెట్ లీగ్ కీ సెలెక్ట్ అయ్యాడు.

ఎక్సలెంట్ స్కూల్ విద్యార్థులు చదువుతో పాటు పోటీ పరీక్షలు మరియు క్రీడాల్లో సత్తా చాటుతూ మరోసారి తల్లిదండ్రుల నమ్మకాన్ నిలబెట్టుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఇద్దరి విద్యార్థులని పాఠశాల ప్రిన్సిపాల్ బాను ఖాన్ ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు చదువు తో పాటు ఇటు క్రీడాల్లో ముందు ఉండటం చాలా ఆనందంగా ఉంది అన్నారు. విద్యార్థులు అందరు వాళ్ళు ఎంచుకున్న రంగాలలో ముందుకు వెళ్తూ భవిష్యత్తు లో మరెన్నో విజయాలు సాధించాలి అనీ విద్యార్థులకి సూచించారు.ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్ జే.ఎం.ఖాన్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

### మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి సమక్షంలో చేరిక

**మేడిపల్లి, విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ 3వ డివిజన్ పరిధిలోని బీజేపీ, కాంగ్రెస్ పార్టీ లకు చెందిన సుమారు 20 మంది నాయకులు 3వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోనేటి వెంకట్ ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సాయిప్రియ నగర్ కాలనీ బీజేపీ నాయకులు అమర్ పటేల్ తో పాటు నాగరాజు రావు, ప్రశాంత్, మహేష్, ఆంజనేయులు పటేల్, సంతోష్, లక్ష్మారెడ్డి, అబ్దుల్, భాస్కర్, శంకర్, అశోక్, రవికాంత్, సునీల్, రామిరెడ్డి, గౌస్ భాయ్, కిషోర్, టింకు, శామ్యూల్, జోసెఫ్, రవితో పాటు తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షుడు పైళ్ల ప్రభాకర్ రెడ్డి, 4వ డివిజన్ అధ్యక్షులు యసారం శ్రీనివాస్, 2వ డివిజన్ అధ్యక్షులు బాల్ రాజు, 3వ డివిజన్ జనరల్ సెక్రటరీ పింగళి జోగిరెడ్డి, రెండవ డివిజన్ యూత్ అధ్యక్షుడు కిరణ్ నాయక్, 2వ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వరికల శ్రీనివాస్ అత్యధిక సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం నియోజకవర్గ రోడ్లకు మహర్దశ

- అభివృద్ధికి రూ. 25 కోట్లు మంజూరు
- హర్షం వ్యక్తం చేసిన మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి



**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం రోడ్లకు మహర్దశ పట్టిందని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి అన్నారు. అందుకు రూ. 25 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు, పెద్ద అంబర్ పేట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కరాచారి మాట్లాడుతూ రోడ్ల అభివృద్ధికి 383 కోట్లు మంజూరు చేయాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డిలు రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు, ఈ మేరకు 5 రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేశారని పేర్కొన్నారు, పెద్ద అంబర్పేట్ నుంచి తొర్రూరు వయా మునగనూర్ రోడ్డుకు ఐదు కోట్లు పెద్ద అంబర్పేట్ పాత నేషనల్ హైవే విస్తరణకు మూడు కోట్లు పెద్ద అంబర్పేట్ నుండి కవాడిపల్లి వయా బలిజగూడ రోడ్డు విస్తరణ మరమ్మత్తుల కోసం రూ. 5 కోట్లు ఇబ్రహీంపట్నం నుండి దండు మైలారం డబుల్ రోడ్డు లో సిసి రోడ్డు నిర్మాణానికి 2. కోట్లు హయత్ నగర్ సాయిబాబా టెంపుల్ నుంచి తొర్రూర్ రోడ్డుకు జి స్కూల్ వరకు 4 లైన్లో రోడ్డు విస్తరణకు రూ.10 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు, ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ మాజీ కౌన్సిలర్లు సిద్ధంకి కృష్ణారెడ్డి, విజయేందర్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ రాజేందర్,బుర్ర సురేష్, శ్రీనివాస్ గౌడ్, జగన్ , ఎఫ్ ఎస్ సి ఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ లక్ష్మారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రామకృష్ణారెడ్డి, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పాలడుగు నాగార్జున, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి నరసింహ, మాధవరెడ్డి, మున్సిపల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నితిన్, సాయి యాదవ్ శ్రీనివాస్ శ్రీకాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.